# ఏసీబీ వలలో మణుగూరు ఎస్సై రంజిత్



టి మీడియా, సెప్టెంబర్ 26, పినపాక ప్రతినిధి:మణుగూరు పోలీస్ స్టేషన్లో నమోదైన ఓ విషయంలో స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు 40 వేల రూపాయలు డిమాండ్ చేసిన ఎస్సై ఏసీబీ వల కు చిక్కాడు. శుక్రవారం ఏసీబీ ఇన్చార్జ్ డిఎస్పి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు పోలీస్ స్టేషన్లోమణుగూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న బత్తిని రంజిత్ స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు 40 వేల రూపాయలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించాడు. బాధితుడి పై అనుమానం వచ్చిన ఎస్ఐ నగదు తీసుకునేందుకు నిరాకరించడంతో, ఎస్సై చేసిన ఫోన్ రికార్డుల ఆధారంగా, అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఆరు నెలల క్రితం ఇదే పోలీస్ స్టేషన్ లో సిఐ సతీష్ ఏసీబీ అధికారులకు చిక్కిన విషయం పాఠకులకు విధితమే.


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 38
సంచిక : 39
పేజీలు : 3

శనివారం, సెప్టెంబర్ 27, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# వీర వనిత ఐలమ్మ





## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా, సెప్టెంబర్ 26,ఖమ్మం:**వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్, జక్కుల వెంకటరమణ, కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగొండ స్వామి,గజ్జల్ల వెంకన్న, పడిగల కృష్ణవేణి, కృష్ణారావు, రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, బాసటి హనుమంతరావు, మాచర్ల వేలాద్రి, మేకల సుగుణ రావు, అమర గాని వెంకటేశ్వర్లు, కూరాకుల నాగభూషణం, పేల్లూరి విజయకుమార్, కత్తి నెహ్రూ గౌడ్, దుప్పటి నగేష్, కూరాకుల నాగభూషణం, భూక్య జ్యోతి, మల్లపు సోమరాజు, దుంపటి నగేష్, మాచర్ల వేలాద్రి, బీరెల్లి సీతారాములు, దొనకొండ ముత్తయ్య, వట్టి కోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు, ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న, కాకులారం నరసింహారావు, అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న గోదావరి

**•మొదటి ప్రమాద హెచ్చరిక జారీ • అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశం**

**టీ మీడియా , సెప్టెంబర్ 26 ,భద్రాచలం :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతూ వస్తోంది. మధ్యాహ్నం 12 గంటలకు గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. రెండు రోజుల క్రితం 30 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతూ ఇవాళ ఉదయానికి 40 అడుగులకు చేరింది.మధ్యాహ్నం 12 గంటలకు 43 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల గోదావరి నీటిమట్టం స్వల్పంగా జరిగే అవకాశం ఉందని తెలుపుతున్నారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో స్నానఘట్టాల వద్ద చాలా మెట్లు, విద్యుత్? స్తంభాలు వరద నీటిలో మునిగిపోయాయి. నదిలో స్నానాలు ఆచరించే భక్తులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. గోదావరి లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.రాష్ట్రాల సరిహద్దులో నిలిచిపోయిన రాకపోకలు : ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్?లో కురుస్తున్న వర్షాలకు ముళ్లకట్ట బ్రిడ్జి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. వాజేడు మండలం వద్ద టేకులగూడెం జాతీయ రహదారిపై ఉన్న రేగుమాకు గండి బ్రిడ్జి మునిగిపోవడంతో ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దు వద్ద రాకపోకల నిలిచిపోయాయి. గోదావరి వరద పోటెత్తడంతో పేరూరు – చంద్రుపట్ల గ్రామాల మధ్యలో ఉన్న మరిమాగు వాగు వంతెన మునిగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తాడువాయి మండలం మేడారం వద్ద జంపన్న వాగు ఉధృతంగా ప్రవహించడంలో దొడ్ల, మల్యాల, కొండాయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# కేంద్రరాష్ట్రాల వైఫల్యంతోనే యూరియా కష్టాలు

**• సీతారామాకు చింతలు తొలగించాలి**

**• రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు**





**టీ మీడియా, సెప్టెంబర్ 26, సింగరేణి (కారేపల్లి)** :యూరియా కోసం ఎన్నడు లేని విధంగా రైతులు అవస్థలు పడుతున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాదినేని రమేష్, బంతు రాంబాబులు విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం సింగరేణి మండల మహాసభ శు క్రవారం భాగం రామనర్సయ్య భవన్ లో ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈమహాసభకు హాజరైన జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం యూరియా సబ్సిడీ తగ్గించుకునే ఎత్తుగడలో భాగమే యూరియా కొరత అని అన్నారు. వ్యవసాయ రంగానికి సబ్సిడీలు తగ్గిస్తూ కార్పొరేట్ మిత్రులకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు. దేశంలో 52 శాతం వ్యవసాయ రంగంపై ఆధాపడిన రైతాంగాన్ని సబ్సిడీలు ఎత్తివేస్తున్న మోడీ, 1శాతం ఉన్న తన కార్పొరేట్ మిత్రులకు రూ.16లక్షల కోట్లు సబ్సిడీ ఇచ్చిందన్నారు. రైతాంగ వ్యతిక విధానాలు అవలంభిస్తున్న ప్రధాని మోడీ రైతు వ్యతిరేక చట్టాల్కెన మూడు రైతు చట్టాలను దొడ్డిదారిన అమలుకు ప్రయత్నిస్తుందని దానిలో భాగంగా విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్ సెలక్షన్ కమిటీకి పంపిందన్నారు. విద్యుత్ సవరణ చట్టంతో ప్రీపెయిడ్ మీటర్లు పెట్టి, నగదు బదిలీ పేరుతో విడుతల వారిగా సబ్సిడీలు ఎత్తివేస్తారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు బడ్జెట్‌ను గ్రీన్ చానల్ ద్వారా రప్పించి చిత్తశుద్ధితో పూర్తి చేయాలన్నారు. ఫారెస్టు క్లియరెన్స్ త్వరితగతిన వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ అమలను విస్మరించిందన్నారు. రూ.31 కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా రూ.16వేల కోట్లు రుణమాఫీ చేసి మాఫీ

3లో...





# విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**● విద్యారంగ అభివృద్ధికి కట్టుబడిన ప్రభుత్వం ● వైరా ఎమ్మెల్యే**

**టీ మీడియా, సెప్టెంబర్ 26, సింగరేణి (కారేపల్లి) :** విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంతర్‌రెడ్డి విద్యరంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి, ప్రభుత్వ రంగ విద్యను ప్రోత్సహిస్తున్నారన్నారు. విద్యార్థుల ఉన్నతికి అధ్యాపకుల కృషితో పాటు, తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎంతో అవసరమన్నారు. తమ పిల్లల ప్రవర్తన, చదువుల విషయంలో ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రగతి కార్డులను తల్లిదండ్రులకు అందించారు. ఈ,సంధర్భంగా ప్రిన్సిపాల్ విజయకుమారి కారేపల్లి కళాశాలకు అదనంగా 6 తరగతి గదులు నిర్మాణానికి నిధులు మంజూరుకు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గదులనిర్మాణానికి ఎస్టిమేషన్ వేయించాలని సూచించారు. అనంతరం కళాశాలలో బతుకమ్మ అడారు. ఈకార్యక్రమంలో సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపి, అధ్యాపకులు సుధారాణి, వేణు, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, దుర్గాప్రసాద్, వనిత, పార్థసారథి, యాకయ్య, లక్ష్మినారాయణ, రమా, కాసిం, రాంబాబు, బాబురావు, షాజిదా పాల్గొన్నారు. అనంతరం ఐలమ్మకు నివాళి అర్పించారు.



## ప్రగతి కాలేజీ విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు

**టి మీడియా, సెప్టెంబర్ 26, పినపాక ప్రతినిధి:**రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ నోవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలో మణుగూరు సాయి నగర్ కి చెందిన మంచర్ల రంజిత్ బాబు కుమార్తె హనిస్క మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సాధించినందున శుక్రవారం ప్రగతి కళాశాల ఏవో దొడ్డ రమేష్, జిల్లా ఇన్చార్జి రాగ వెంకట్ శాలువా తో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంత విద్యార్థిని ఎంబిబిఎస్ సీటు సాధించడం గర్వకారణమ ని, ఆమె పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులు ప్రగతి కాలేజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డికి, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులకు దసరా సెలవుల్లో ఇంటర్న్ షిప్

**- వైట్ హౌస్ ను సందర్శించిన ప్రిన్సిపాల్**

**టీ మీడియా , సెప్టెంబర్ 26 , మహబూబాబాద్**
:మహబూబాబాద్ స్థానిక కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల దసరా సెలవుల్లో భాగంగా వృత్తి విద్యపై ఇంటర్న్ షిప్ కొరకు వైట్ హౌస్ మేనేజర్ జి. నాగరాజు ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్యపై పది రోజులపాటు ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని ఆదివారం రోజున ప్రారంభించారు. చదివిన దానికంటే చూసి నేర్చుకోవడం వల్లే అధిక జ్ఞానాన్ని పొందవచ్చు అని అంటున్నారు. పాఠశాల రోజులతో పాటు, సెలవు దినాల్లో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందించే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా వైట్ హౌస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 10 రోజులపాటు వృత్యాంతర శిక్షణ అందించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రిన్సిపాల్ జి .ఉపేందర్ రావు ఆరవ రోజు ఇంటర్న్ షిప్ వైట్ హౌస్ షాపును సందర్శించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడుతూ విద్యార్థులు సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించాలని సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నంతగా రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు, ఒకేషనల్ టీచర్ జి. శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి

**టి మీడియా, సెప్టెంబర్ 26, పినపాక ప్రతినిధి:**తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతిని శుక్రవారం అశ్వాపురం మండల బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె కనబరిచిన పోరాట పటిమను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి,పినపాక నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ కంచుగంట్ల వీరభద్రం,ఆనందాపురం మాజీ సర్పంచ్ ఏనుగుల సత్యనారాయణ,బీసీ సెల్ అధ్యక్షులు భాగవతపు సతీష్, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,చిలకా వెంకటరామయ్య,భూక్యా చందూలాల్ ,గద్దల రామకృష్ణ, గొర్రెముచ్చు వెంకటరమణ,శివ్వారపు డాక్టర్ బాబు,అంబటికర్ర శ్రీనివాస్,తాటిపాముల రమేష్,చెట్టుపల్లి శేఖర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సభ్యత్వం నమోదు



**టీ మీడియా సెప్టెంబర్ 26, ఖమ్మం :**
ఖమ్మం జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఫండ్స్ నిధులు సాధించకోవాలంటే మనం ఐక్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో మన జనాభా లెక్కల కోసం ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల సభ్యత్వం నమోదు చేయాలి కాబట్టి రాష్ట కమిటీ సభ్యులు గా కొంత మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగింది స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా. శెట్టి రంగారావు పటేల్ని ఎంపిక చేయడం జరిగింది స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి దేవేందర్ పటేల్ స్టేట్ సెక్రటరీ గోవిందు శ్రీనువాసు రావు రాష్ట సహాయ కార్యదర్శి సూరంశెట్టి కిషోర్ పటేల్ స్టేట్ ఆర్గనేజింగ్ సెక్రటరీ వేముల కృష్ణ ప్రసాద్ పటేల్ అందరికి నియామక పత్రాలు కొండ దేవయ్య పటేల్ గారు అందజేశారు వారు మాట్లాడూతు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనాభా లెక్కల సేకరణ కోసం పది వేల మందికి సభ్యత్వం కోసం బుక్స్ నూతన కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమం కొత్త సీత రాములు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ పొదిల రవికుమార్, కనకం జనార్ధన్, కనిశెట్టి నర్సయ్య, సూరంశెట్టి నాగభూషణం, కార్పొరేటర్లు రాపర్తి శరత్, చామకూరి వెంకట నారాయణ,మదూరి పూర్ణ, మదూరి సైదారావు, చెరుకూరి పూర్ణ, జివివిఎల్ నాగేశ్వరరావు, చౌడం నరసింహారావు, విప్లవ్ కుమార్, నరాల నరేష్, తాళ్ళూరి సోమయ్య, మాదంశెట్టి హనుమంత రావు, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, సూరయ్య, ఆర్ కె నాయుడు మరియు జయప్రకాశ్ పటేల్స్ అందరు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అనుబంధ సంఘాల ఎన్నిక

**టి మీడియా, సెప్టెంబర్ 26, పినపాక ప్రతినిధి:**బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు శుక్రవారం అశ్వాపురంలోని పార్టీ కార్యాలయంలో అనుబంధ సంఘాల మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎస్టి సెల్ గౌరవ అధ్యక్షుడిగా బొర్రా శ్రీను, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కాట్రాజు కొండల రావు,బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ్వారపు డాక్టర్ బాబు,అశ్వాపురం గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చెట్టుపల్లి శేఖర్,ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా అంబటికర్ర శ్రీనివాస్,అశ్వాపురం గ్రామ బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడిగా మురికిపూడి అశోక్,అశ్వాపురం గ్రామ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గద్దల బాలకృష్ణ,ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా జరుపుల నరేష్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా అరసపల్లి పవన్,బీసీ సెల్ సహాయ కార్యదర్శిగా తాటిపాముల రమేష్, ఎస్టీ సెల్ సహాయ కార్యదర్శిగా కాకా సర్వేశ్ లను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగంట్ల వీరభద్రం,పినపాక నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,చిలకా వెంకటరామయ్య,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చల్లా రాజేష్,బీసీ సెల్ అధ్యక్షుడు భాగవత సతీష్,మండల యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,ఆనందాపురం మాజీ సర్పంచ్ ఏనుగుల సత్యనారాయణ,చుంచు రామ్మూర్తి,మంచే రాము,కడారి నవీన్,మెడుదుల నవీన్,దేవనబోయిన మహేష్,చింతలపూడి వెంకటేశ్వర్లు,తంగేడి సందీప్,కోల రఘు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐలమ్మ జయంతి వేడుకలు

**వీర వనిత చిట్యాల ఐలమ్మ : - డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ**

**టీ మీడియా, సెప్టెంబర్ 26, ముదిగొండ**
:ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను తహశీల్దార్ సునీతా ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది అందరూ కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చిట్యాల ఐలమ్మ బహుజన ఆత్మ గౌరవానికి ప్రతీక అని కొనియాడారు.తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజా స్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం రోకలి బండతో భూస్వాముల దొరల గుండెల్లో గుబులు పుట్టించి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యాన్ని పౌరుషాన్ని తెలంగాణ అస్తిత్వాన్ని ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పాయన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగ లక్ష్మీ,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి,జానీ మియా, జూనియర్ అసిస్టెంట్ జ్యోతి రవీంద్ర, జీపీఓ లు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం

**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు గౌడ్**



**టీ మీడియా , సెప్టెంబర్ 26 ,ముదిగొండ**
:స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం జీవో 09 విడుదల చేసింది..బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ముదిగొండ మండల ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతగాని నాగరాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు అలాగే రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం–2018ను సవరించి, ఆర్డినెన్స్‌ను తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లను వర్తింపజేయడానికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని అన్నివర్గాలు హర్షిస్తున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో స్థానికసంస్థల ఎన్నికలకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీలకు పదవులు దక్కుతాయని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు.



## కారేపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**టీ మీడియా, సెప్టెంబర్ 26, సింగరేణి (కారేపల్లి):**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకను శుక్రవారం కారేపల్లి,విశ్వనాధపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, రజక సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ జిల్లా నాయకులు రేగళ్ల మంగయ్య మాట్లాడుతూ సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చ్కెతన్యానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి తెల్పిన వీర వనిత అని కొనియాడారు. చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు కనతాల ఉపేందర్, దాసరి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సత్యం, బెల్లంకొండ వేలాద్రి, యాడారి వెంకన్న, బెల్లంకొండ రాములు, తాళ్లూరి జానకి రాములు. తుపాకుల దర్గులు.జూపల్లి నాగేశ్వరరావు.చెరుకూరి వీరభద్రం.తనకం విజయ్ కొండూరు సత్యం, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదర వీర ప్రతాప్( టోనీ), పొలగాని శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, కుర్సం సత్యనారాయణ సిపిఎం నాయకులు నరేందర్, తలారి దేవప్రకాష్, పాసిన్ని నాగేశ్వరరావు, డీవైఎఫ్ఐ జిల్ల నాయకులు ఆదెర్ల వినయ్, హెూటల్ రాము, జిలకర వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.



## పోషక విలువలు పై ర్యాలీ, ప్రతిజ్ఞ

**-అమ్మ పాలు బిడ్డకు అమృతం లాంటివి**

**-కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ లక్ష్మి**

**టీ మీడియా, సెప్టెంబర్ 26 ,కామేపల్లి:**కామేపల్లి హరిజనవాడ అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం సందర్భంగా తల్లులకు పోషకాహారం పై శుక్రవారం అవగాహన కల్పించారు.రెండు సంవత్స రాల లోపు పిల్లల పోషణ,వారి అభివృ ద్ధి,రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు ఈ సందర్భం గా కామేపల్లి ఐసిడిఎస్ సర్కిల్ సూపర్వై జర్ పారుపల్లి లక్ష్మి అవగాహన కల్పిం చారు.అనంతరం ఆమె మాట్లాడుతూపోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసు కొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.తల్లి పాలే బిడ్డకు అమృతం అన్నారు.తల్లు లు పిల్లలకు రెండేళ్లు పాటు పాలు అం దించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ,గర్భిణీలు,తల్లులు,మహిళలు పాల్గొన్నారు.గోపాలపురం అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆర్ బి ఎస్ కే డాక్టర్, అంగన్వాడీ టీచర్ వై.జ్ఞానమ్మ,సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిగొండ రెవిన్యూ ఇన్స్పెక్టర్ - 2 గా జానీ మియా



**టీ మీడియా, సెప్టెంబర్ 26, ముదిగొండ :** ముదిగొండ రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్- 2 గా షేక్ జానీ మియా బుధవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ రెవెన్యూ సంబంధమైన సమస్యలను జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కారం చేసి రైతులకు,మండల ప్రజలకు,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా చర్యలు చేపడతానన్నారు.



## ముదిగొండ లో ప్రత్యేక దంత వైద్య శిబిరం

**టీ మీడియా, సెప్టెంబర్ 26, ముదిగొండ :** ముదిగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ సి యచ్ సి నెలకొండపల్లి రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు తగు చూచనలు అందజేశారు. అలాగే దంత సమస్యలపై అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అంకం అరుణదేవి, ఆయుష్ హెూమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, సిఎచ్ఓ మధుసుధణరావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, స్టాఫ్ నర్సులు కుమారి, శారద తదితరులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు దంత వైద్య ఆరోగ్యంపై సేవలు అందించడంలో ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని వైద్యులు పేర్కొన్నారు.

## గొడవర్తి రామారావు మృతి



**- మాజీ ఎంపీ నామ సంతాపం**

**టీ మీడియా, సెప్టెంబర్ 26,ఖమ్మం:**ప్రముఖ వ్యాపారవేత్త, ఖమ్మం మార్కెట్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు గొడవర్తి రామారావు మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి ధర్మపత్ని గౌరమ్మ కాలం చేసి ఆరు నెలలు గడవకముందే రామారావు కూడా మృతి చెందడం ఇటు ఖమ్మం వ్యాపార రంగం తో పాటు వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపార, సేవారంగాల్లో చేసిన కృషిని కొనియాడుతూ, అనేక దశాబ్దాలుగా వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసి అందరితో కలివిడిగా మెలిగారని గుర్తుచేశారు. రామారావు ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కారేపల్లిలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల ధర్నా




**జీవో నెం.64ను రద్దు చేయాలి -సీఐటీయు**

**టీ మీడియా, సెప్టెంబర్ 26, సింగరేణి (కారేపల్లి) :** గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్స్ పని చేసే డైలీ వర్కర్ల సమస్యలపై శుక్రవారం సీఐటీయు ఆధ్వర్యంలో కారేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జీవో నెం. 64 ను రద్దు చేయాలని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, డైలీ వేజ్ వర్కర్స్‌యూనియన్(సీఐటీయు) జిల్లా నాయకులు బి అనంతరాములు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో హాస్టల్ డైలీ వర్కర్లుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం అమలు చేయడం లేదని కేవలం రూ.11,700 మాత్రమే వేతనంగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంతీసుకవచ్చిన జీవో నెం.64 నేటి ప్రభుత్వం అమలుకు పూనుకోని వేతనాలు సగానికి సగం తగ్గిస్తుందన్నారు. ప్రస్తుత ఇస్తున్న మాదిరిగానే కలెక్టర్ గెజిట్ ద్వారా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్లకు టైం స్కేల్ అమలు చేయాలని, పర్మినెంట్ చేయాలని, హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు దిబండగా మారిన జీవో నెంబర్ 64 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులనే తీసుకోవాలని, పూర్తి కాలం పనిచేస్తున్న వారికి పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. 15 రోజులుగా సమ్మె చేస్తున్నారని, విద్యార్థులకు వార్డెన్లే వంట చేస్తున్నారన్నారు. విద్యారంగం ఉన్నత స్థితికి తెస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రభుత్వం హాస్టల్ డైలీ వర్కర్ల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధఅతం చేస్తామని కె నరేంద్ర హెచ్చరించారు. అనంతరం కారేపల్లి మండలానికి వచ్చిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో నాయకులు మాతృ, నంద, జి.పద్మ, యు.రాధా, ఎం.గురవమ్మ, పి. కృష్ణ, సారంగి, కోటమ్మ, సుభద్ర, బావ్ సింగ్, వెంకట్రాం, శ్రీను, ద్వాలి, ఎం.బావ్ సింగ్, పి.అనంత రాములు, స్వరూప, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**టీ మీడియా, సెప్టెంబర్ 26,ఖమ్మం:**తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆరో రోజు శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో మార్కెటింగ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అలిగిన బతుకమ్మ వేడుకలలో మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి లిసత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.బతుకమ్మ వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మ తల్లికి పసుపు కుంకమలతో పూజలు చేశారు. బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట, పాటలతో ఎమ్మెల్యే సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కార్యదర్శి ఆంజనేయులు, వైరా మార్కెట్ కార్యదర్శి మొహసీన్ సుల్తానా, మార్కెటింగ్ శాఖ సిబ్బంది రామకృష్ణ, సాదిక్, యశోద, పద్మ, శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం : టీ మీడియా, సెప్టెంబర్ 26,**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు చాకలి ఐలమ్మ గారి 130వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా నివాళులు అర్పించారు.ఎస్పీ గారితో పాటు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ గారు ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు.ఇలాంటి పోరాట యోధుల ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,రవి,లాల్ బాబు,కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి. బహుమతులు గెలుపొందండి



**-డీఎం రాజ్యలక్ష్మి**

**టీ మీడియా, సెప్టెంబర్ 26,కొత్తగూడెం :** దసరా పండుగ సంధర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులను అందించనున్నట్లు కొత్తగూడెం డీఎం యు.రాజ్యలక్ష్మీ శుక్రవారం తెలిపారు. ఈ నెల 27 నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని ఏసీ, నాన్ ఏసీ, లహరి ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో ప్రయాణం చేసే వారు ప్రయాణం అనంతరం టికెట్ వెనుకాల ప్రయాణికుడి పేరు, సెల్ నంబర్, అడ్రస్ రాసి కొత్తగూడెం డిపో పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు బస్టాండ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్సుల్లో వేయాలని సూచించారు. అక్టోబర్ 8వ తేదీన రీజినల్ మేనేజర్ కార్యాలయంలో లక్కీ డ్రా ద్వారా ముగ్గురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.25 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి రూ.10 వేల నగదును అందిచనున్నట్లు వెల్లడించారు. దసరా పండుగకు ప్రయాణీకులు ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేయాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని ఆమె ఆకాంక్షించారు.



## సాంస్కృతిక మహెూత్సవం బతుకమ్మ

**-ఏరియా జీఎం శాలెం రాజు**

**టీ మీడియా, సెప్టెంబర్ 26,రామవరం :** బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు ప్రతీక. తెలంగాణకే సొంతమైన పూల పండుగ. అందరిలో ఐక్యతను పెంపొందించే ఈ పండుగను ప్రతి ఒక్కరూ గౌరవంగా జరుపుకోవాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలెం రాజు అన్నారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాలెం రాజు, ,విశిష్ట అతిథిగా సేవా అధ్యక్షురాలు మధురవాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న జరిగే ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలో బతుకమ్మలను పేర్చుకొచ్చిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ అలాగే 10 కన్సోలేషన్ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సభ్యులు పద్మావతి సూర్యనారాయణ రాజు, సేవా సెక్రటరీ వై.అనిత, జీఎం కార్యాలయ మహిళా ఉద్యోగినులు, రెస్క్ స్టేషన్ లో నివాసముంటున్న ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## కేంద్రరాష్ట్రాల వైఫల్యంతోనే యూరియా కష్టాలు

పూర్తి అయిందని ప్రకటించటం సిగ్గుచేటన్నారు. 40 శాతం రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు విడుదల రైతు భరోసాను ఎగవేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదన్నారు. రబీ బోనస్ ఇంతవరకు జాడలేదని, పంట నష్టపరిహారం అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. రైతాంగ సమస్యలపై రైతు సంఘం రైతులను సమీకరించి పోరాటం చేయనున్నట్లు తెలిపారు.

**రైతు సంఘం నూతనకమిటీ ఎన్నిక**

సింగరేణి మండలం తెలంగాణ రైతు సంఘం నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షులుగా ముండ్ల ఏకాంబరం, కార్యదర్శిగా వజ్జా రామారావులను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శి చింతనిప్పుల చలపతిరావు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, బానోత్ బన్సీలాల్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు సురబాక ధనమ్మ కొండ బోయిన ఉమావతి మండల నాయకులు కొత్తూరి రామారావు.తలారి దేవప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.